ప్రచురణార్థమైన

# భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము

## సివిల్ అప్పీల్ అధికార పరిధి

## సివిల్ అప్పీల్ నెం.760/2023

**ది కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ మరియు ఇతరులు** **అప్పీలుదారు (లు)**

**వెర్సస్**

**నీరజా పైప్స్ ప్రైవేట్. లిమిటెడ్.** **. ప్రతివాది(లు)**

**తీర్పు**

**ఎస్. రవీంద్ర భట్ ,న్యాయమూర్తి.**

1. పార్టీల తరపు న్యాయవాదుల సమ్మతితో ఈ అప్పీలును విచారించాము. అప్పీలుదారు, వాణిజ్య పన్ను అధికారి (ఇకపై ఇది "రెవెన్యూ" అని పేర్కొనబడుతుంది) తెలంగాణ హైకోర్టు తీర్పు మరియు ఉత్తర్వుల వల్ల వ్యధితుడు , దీని ద్వారా ప్రతివాది (ఇకపై "అసెస్సీ" అని పేర్కొనబడతారు ) దాఖలు చేసిన రిట్ పిటిషన్ అనుమతించబడింది.

2. ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్ టాక్స్ యాక్ట్ 1957 (ఇకపై "ఏపీజీయస్ టి యాక్ట్") మరియు తెలంగాణ స్టేట్ వాల్యూ యాడెడ్ టాక్స్ యాక్ట్ 2005 (ఇకపై "వ్యాట్ యాక్ట్") కింద 2005-06, 2008-09, 2009-10 మరియు 2010-11 సంవత్సరాలకు సంబంధించిన అసెస్ మెంట్ ఆర్డర్ కాపీలను అందించలేదని పన్ను అసెస్సీ రెవెన్యూని ప్రశ్నించాడు మరియు 03.02.2012 నాటి జప్తు ఆర్డర్ను ఎత్తివేయకపోవడం మరియు వ్యాట్ చట్టము సెక్షన్ 27 కింద రెవెన్యూ రికవరీ యాక్ట్ , 1864 (ఇకపై "ఆర్ఆర్ యాక్ట్") నిబంధనలును అమలు చేస్తూ ఫారం V కింద 20.02.2018 నాటి మరొక సవరించిన జప్తు ఆర్డర్ ఎత్తివేయడంలేదు . 2005-06 నుండి 2008-09,2009-10 మరియు 2010-11 సంవత్సరాలకు ఎస్సెస్ మెంట్(ఎ వై లు) రెవెన్యూ అసెస్ మెంట్ఆర్డర్ లు జారీ చేసింది, దీని కింద

1,88,81,000/-, ₹ 2,38,84,000/- మరియు 2,21,83,854/- వరుసగా పన్ను చెల్లించాల్సిన బాకీగా క్లెయిమ్ చేయబడ్డాయి.

3. రెవెన్యూ, అనేక అభ్యర్థనలు చేసినప్పటికీ, అసెస్మెంట్ ఆర్డర్లను సమర్పించలేదని, వాటి గురించి తెలియదని అసెస్సీ హైకోర్టు ముందు వాదించారు. ఈ ఆర్డర్ లు ఇవ్వనందున వాటి ఖచ్చితత్వాన్ని పరిశీలించలేకపోయామని మరియు అవి వ్యాట్ యాక్ట నిబంధనలుకు అనుగుణంగా ఉన్నాయా అని, ఇంకా శాసనం ప్రకారం పరిష్కారాలను పొందటానికి వీలు కలుగుతుందేమోనని అసెస్సీ వెల్లడించారు . ఆర్ ఆర్ యాక్ట్ కింద ఫారం v లో 03.02.2012 నాటి నోటీసు పన్ను బకాయిలను రూ.5,59,58,758/- చెల్లించనందుకువ్యాట్ యాక్ట్ లోని సెక్షన్ 27ని అమలు చేశారని అసెస్సీ ఆరోపించా పన్ను బకాయిలు మరియు దాని వివిధ ఆస్తులను అటాచ్ చేయడం ఫారం V లో ప్రతిబింబించిన బకాయిలు తప్పు అని అధికారుల దృష్టికి తీసుకురావడానికి దారి తీసింది. 2001-02 మరియు 2003-04 సంవత్సరానికి అస్సెస్ మెంట్ ఆర్డర్లు 24.04.2005 తేదీన సవరించబడ్డాయి, ఫలితంగా అదనపు పన్ను సేకరణ జరిగింది; సేకరించిన అటువంటి అదనపు పన్నును తదుపరి డిమాండ్ కోసం సర్దుబాటు చేయాలని అది అభ్యర్థించింది. అసెస్సీ ప్రకారం, ఆ తరువాత రెవెన్యూ తదుపరి నోటీసు జారీ చేయలేదు మరియు సుమారు ఆరు సంవత్సరాలు తరువాత 20.02.2018 తేదీన ఫారం V లో సవరించిన నోటీసు జారీ చేయబడింది, 2005-06 నుండి 2008-09,2009-10 మరియు 2010-11 వరకు పన్ను కాలానికి ₹ 5,59,78,758/- మొత్తంలో పన్ను బకాయిలను చూపుతూ భవనం (అసెస్సీ కి చెందినవి) సర్వే నెం. 182-హౌస్ నెం .7-3-52/1/2 రంగారెడ్డి జిల్లా, రాజేంద్ర నగర్ మండలం, గగన్ పహాడ్ గ్రామంలోని 2,224.05 చదరపు గజాల విస్తీర్ణం గల భూమి. అసెస్సీ నివేదన పత్రాలపై ఆధారపడ్డారు. డిమాండు మరియు జప్తు నోటీసులను రద్దు చేయమని రెవెన్యూను అదిగేందుకు.

4. అసెస్ మెంట్ ఉత్తర్వులు కాపీలను అందించాలని అసెస్సీ అనేక అభ్యర్థనలు చేసినప్పటికీ, అటువంటి ఉత్తర్వుల అమలు తేదీని కూడా ఆమోదించినప్పటికీ, రెవెన్యూ శబ్దంగా ఉండి, అదీ ఇదీ అందించలేదని కూడా వెల్లడించారు. అందువల్ల చట్టం ద్వారా తప్పనిసరి చేయబడిన అసెస్ మెంట్ ఆర్డర్ ల చర్య చట్టం ఆదేశానుసారం, ప్రభావితం చేయకుండా, రెవెన్యూ బకాయిలుగా చూపిన పన్నును క్లెయిమ్ చేయలేరని దాని ఆస్తులను అటాచ్ చేస్తూ ఆర్ఆర్ చట్టం నిబంధనల ఆశ్రయించడానికి లేదని అసెస్సీ కోరారు.

5. రెవెన్యూ, తనవంతు సమాధానంగా , వ్యాజ్యాన్ని వ్యతిరేకించింది మరియు అసెస్సీ హెచ్‌ఆర్ స్ట్రిప్స్, విభాగాలు మరియు పైపుల తయారీ మరియు అమ్మకం వ్యాపారంలో నిమగ్నమై ఉన్నారని మరియు అంతర్-రాష్ట్ర మరియు అంతర్-రాష్ట్ర అమ్మకాలను ప్రభావితం చేశారని పేర్కొంది. ఏ వై 2005-06 నుండి 2008-09 వరకు, 06.06.2009 తేదీన ఫారం వ్యాట్ 305ఎ లో షోకాజ్ నోటీసు జారీ చేస్తూ ₹1,86,80,708/- చెల్లించాలని ప్రతిపాదించింది. అసెస్సీ నుండి అభ్యంతరాలు కోరబడ్డాయి. అయితే వాటిని 06.07.2009 తో వరకు దాఖలు చేయలేదు. పర్యవసానంగా, షోకాజ్ నోటీసులో ప్రతిపాదించిన విధంగా చెల్లించాల్సిన పన్నును నిర్ధారిస్తూ 07.07.2009 తేదీన అసెస్స్ మెంట్ ఆర్డర్లు జారీ చేయబడ్డాయి. ఈ అసెస్ మెంట్ ఆర్డర్ ను హైకోర్టులో డబ్ల్యూ.పి.నెం.27331/2009 లో సవాలు చేశారు. 15.04.2010 తేదీ నుండి నాలుగు వారాల్లోపు అసెస్సీ 20 లక్షలు డిపాజిట్ చేయాలనే షరతుపై, ఆరు వారాల వ్యవధిలోపు 06.06.2009 తో నాటి వ్యాట్ 305ఎ నోటీసుపై అభ్యంతరం దాఖలు చేయడానికి అసెస్సీ ని అనుమతిస్తూ 15.04.2010 తేదీన కోర్టు పరిష్కరించింది. అయితే, పేర్కొన్న వ్యవధిలో డిపాజిట్ చేయబడలేదు; కోర్టు ఆదేశించిన విధంగా, అసెస్సీ కూడా షోకాజ్ నోటీసుపై తన అభ్యంతరాలను దాఖలు చేయలేదు.ఫలితంగా, 07.07.2009 తేదీ నాటి అసెస్ మెంట్ ఆర్డర్ లో సూచించినట్లుగా 31.03.2011 తో నాటి పన్ను డిమాండ్ ను ₹1,86,80,708/- మొత్తంగా నిర్ధారిస్తూ రెవెన్యూ ప్రొసీడింగ్స్ జారీ చేసింది. కంపెనీ డైరెక్టర్ అయిన శ్రీ పంకజ్ అగర్వాల్ కు 31.03.2011 తేదీ నాడే ఈ ప్రొసీడింగులను పంపినట్లు మరియు అది యథోచితంగా జరిగిందని రెవెన్యూ ఆరోపించింది, స్వీకరించబడింది.

6. అదేవిధంగా అసెస్ మెంట్ సంవత్సరాలు 2009-10 మరియు 2010-11 కోసం, చట్టం కింద మదింపులను 2,38,84,812/- మరియు 1,21,83,884/- గా ఖరారు చేసినట్లు రెవెన్యూ వెల్లడించింది. అసెస్సీ చెల్లించాల్సిన పన్నును మామూలు పద్ధతిలో చెల్లించనందున ₹5,50,58,758/- చెల్లింపు కోసం 14.06.2011 తేదీన అత్యవసర నోటీసు జారీ చేయబడింది. ఇందులో మునుపటి కాలానికి అనగా 2005-06 నుండి 2008-09 వరకు చెల్లించవలసిన పన్ను బకాయిలు ఉన్నాయి. అసెస్సీ కంపెనీ డైరెక్టర్లలో ఒకరైన శ్రీ నీరజ్ అగర్వాల్ కు అదే రోజున ఈ అత్యవసర నోటీసు జారీ చేయబడిందని పేర్కొన్నారు. బాకీ ఉన్నట్లుగా సూచించబడిన బకాయిలు చెల్లించలేదు,

ఫలితంగా అసెస్సీ ఆస్తులను అటాచ్ చేయడానికి ముందు ఆర్ఆర్ చట్టము కింద 12.09.2011 తేదీన ఫారం IVలో డిమాండ్ నోటీసు ఇవ్వబడింది.ఎటువంటి ప్రతిస్పందన లేదా అమలు లేనందున, ఆర్ఆర్ చట్టం కింద ఫారం V లో 03.02.2012 తేదీన జప్తు ఆర్డర్ జారీ చేయబడింది.అప్పుడు కూడా అసెస్సీ ఎటువంటి ఉపశమనం పొందడానికి రెవెన్యూను సంప్రదించలేదు, సరికదా అందుకు బదులుగా మౌనంగా ఉన్నారు.

7. అసెస్సీ బ్యాంకర్ కెనరా బ్యాంక్ తనకు ఇచ్చిన రుణాలను తిరిగి పొందడానికి తన స్థిరాస్తులను బహిరంగ వేలంలో విక్రయించడానికి 14.08.2011 తేదీన అధిసూచన జారీ చేసిందన్న విషయం తనకు తెలుసునని కూడా రెవెన్యూ పేర్కుంది. వ్యాట్ చట్టం లోని సెక్షన్ 25 మరియు 26 నిబంధనల ప్రకారం, బ్యాంకు బకాయిల కంటే పన్ను బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది. అవి వ్యాట్ డీలర్ యొక్క ఆస్తులపై ప్రథమ ఆరోపణకు కారణమవుతాయి. అందువల్ల, 14.08.2011 తేదీ నాటి అధిసూచన ప్రకారం, ఆస్తిని విక్రయించడం కొనసాగించవద్దని పిటిషనర్ యొక్క బ్యాంకర్ ను రెవెన్యూ అభ్యర్థించింది మరియు బహిరంగ వేలంలో అమ్మకం జరిగినట్లయితే, అసెస్సీ అమ్మకం ద్వారా వచ్చే రాబడిని పన్ను బకాయిల కింద చెల్లించాలని కూడా అభ్యర్థించింది. బ్యాంకు జారీ చేసిన 14.08.2011 తేదీ అధిసూచన చట్టవిరుద్ధం మరియు వ్యాట్ చట్టం యొక్క నిబంధనలుకు విరుద్ధంగా ఉందని ప్రకటించాల్సిందిగా అభ్యర్థిస్తూ రిట్ పిటిషన్ నెం .25943/2011 దాఖలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది. ఆ ప్రొసీడింగులో అసెస్సిని రెండవ ప్రతివాదిగా పేర్కున్నారు. అసెస్ మెంట్ ఆర్డర్లు అసెస్సీకి అందించబడ్డాయని, ఆ అసెస్ మెంట్ ఆర్డర్లు అంతిమత్వానికి చేరుకున్నాయని, ఫలితంగా తీర్చవలసిన బాధ్యత స్పష్టమవ్వసాగిందని రెవెన్యూ ప్రత్యేకంగా పేర్కొంది. అసెస్ మెంట్ ఆర్డర్ జారీ చేయడాన్ని తిరస్కరిస్తూ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం ద్వారా అసెస్సీ ఆ వాదనలను వ్యతిరేకించలేదు. ఆ రిట్ ప్రొసీడింగులో, ప్రారంభ మధ్యంతర ఉత్తర్వు తరువాత, హైకోర్టు, 13.02.2015 తేదీన, బ్యాంకర్ డైరెక్టర్ ఆస్తుల వేలంపాటను కొనసాగించడానికి అసెస్సీ బ్యాంకర్ ను అనుమతించింది. కానీ 14.08.2011 తేదీ నాటి అధిసూచనలోని సీరియల్ నంబర్లు 4,5 మరియు 6 లో పేర్కొన్న కంపెనీ ఆస్తికి సంబంధించి అమ్మకపు ధృఢీకరణ జారీ చేయకూడదనే నిర్బంధ ఉత్తర్వును కొనసాగించింది. ఫలితంగా, రెవెన్యూ ఆర్ఆర్ చట్టము కింద ఫారం IV మరియు V లో సవరించిన జప్తు నోటీసులను జారీ చేసింది,

మదింపుదారుల స్థిరమైన ఆస్తిని 2, చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు దానిపై ఉన్న భవనాన్ని అటాచ్ చేసింది. అయితే ఫారం IV మరియు V లో సవరింపుతో జారీ చేసిన జప్తు ప్రొసీడింగులకు కూడా అసెస్సీ కంపెనీ స్పందించలేదు . ఈ పరిస్థితుల్లోనే రెవెన్యూ ఆస్తికి సంబంధించి ఫారం V లో 20.02.2018 తేదీ నాటి మరొక జప్తు నోటీసును జారీ చేసింది మరియు ఈ నోటీసు కాపీని శ్రీ పంకజ్ అగర్వాల్ మరియు నీరజ్ అగర్వాల్ , అనగా అసెస్సీ కంపెనీ డైరెక్టర్లకు అందించింది.

8. అసెస్మెంట్ ఆర్డర్ల ధృవీకరించబడిన కాపీలను అందించడానికి అసెస్సీ మొదటిసారిగా 18.06.2018 తేదీనా నివేదన పత్రాన్ని సమర్పించాడని పేర్కొన్నారు. పేర్కొన్న విజ్ఞప్తులను పునరుద్ధరించే ఇలాంటి నివేదన పత్రాలను 24.10.2018 మరియు 05.03.2019 తేదీలలో కూడా జారీ చేయబడాయి. రెవెన్యూ ప్రకారం, ఈ నివేదన పత్రాలలోదీనిలోని రెవెన్యూ ఆమోదించిన అసెస్ మెంట్ ఆర్డర్లు అందజేయబడలేదని పేర్కొనలేదు, సరి కదా అసెస్ మెంట్ ఆర్డర్లు మా వద్ద అందుబాటులో ఉంది మరియు మా ఫ్యాక్టరీ చాలా కాలం క్రితం మూసివేయబడింది మరియు పైన పేర్కొన్న ఆర్డర్లు మా రికార్డులలో కనుగొనబడవు " అని పేర్కొన్నాయి . జారీ చేయబడిన అసెస్ మెంట్ ఆర్డర్ల కాపీలను సమర్పించలేదని వచ్చిన ఆరోపణ, తరువాతి ఆలోచనగా రెవెన్యూ పేర్కొంది. పన్ను బకాయిల వసూలు చేయుట కోసం ప్రతివాది ప్రారంభించిన చర్యను అడ్డుకునేందుకు మునుపటి రెండు రిట్ ప్రొసీడింగులలో అసెస్స మెంట్ ఆర్డర్లను అమలు చేయకపోవడం గురించి లేవనెత్తలేదు, ఇది నిజాయితీ గైరుహాజరీదని రెవెన్యూ వాదించింది.

9. వ్యాట్ చట్టము అసెస్స కి నోటీసులు మరియు ఆదేశాలను జారీ చేసే విధానం మరియు పద్ధతిని నిర్దేశిస్తుందని ఆక్షేపిత ఉత్తర్వు గమనించింది; తెలంగాణ వ్యాట్ రూల్స్ 5 ("నియమాలు") లోని రూల్ 64(నిబంధనలు) దాని లోని విధానాన్ని నిర్దేశిస్తుంది. అసెస్సీ ఒక కంపెనీ కాబట్టి, అది రూల్ 64(1)(బి) న్యాయ సూత్రంగా ఉపకరించబడుతుందని, దాని ప్రకారం ఏదైనా నోటీసు లేదా ఉత్తర్వు జారీ చేయబడినట్లయితే మండలి ఏదైనా చట్టబద్ధంగా అందజేసినట్లుగా పరిగణించబడుతుందని, అనగా –(i) అది వ్యక్తిగతంగా నియమిత వ్యక్తికి అందించబడినా; లేదా (ii) చట్టం కింద నోటీసు అందజేసేందుకు వ్యక్తి లేదా వ్యక్తి యొక్క రిజిష్టర్డ్ కార్యాలయంలో వదిలివేయబడినా; లేదా (iii) దానిని రాష్ట్రంలోని ఆ వ్యక్తి యొక్క ఏదైనా కార్యాలయం వద్ద వదిలివేయడంగాని లేదా వ్యాపార స్థలానికి రిజిష్టర్డ్ పోస్టు ద్వారా

పంపబడడంగాని మరియు (iv) అది అందజేయకుండా తిప్పి పంపబడి స్థానిక వాణిజ్య మండలి లేదా వాణిజ్య సంస్థ బోరు మీద ప్రదర్శించినట్లయితే అంటు కోర్టు నిర్ధారించింది. ఎ వై 2005-06 నుండి 2008-09కు తేదీ 31.03.2011 తేదీ అసెస్ మెంట్ ఉత్తర్వుకు సంబంధించినంతవరకు రికార్డులో రిట్ పిటిషన్ లో సాక్షి అయిన డైరెక్టర్ మిస్టర్ పంకజ్ అగర్వాల్ ప్రతినిధ్యం వహించే అసెస్సికి ఉత్తరువు అందజేయబడిందని రికార్డు లోని వివరాలు తెలియజేస్తున్నాయని నిర్ధారించబడింది . అసెస్స్ మెంట్ సంవత్సరాలు 2005-06 నుండి 2008-09 వరకు జారీ చేసిన ఉత్తర్వును సందేహించలేమని; అసెస్సీ అసెస్ మెంట్ ఉత్తర్వును ప్రశ్నించనందున, అది తుది దశకు చేరుకుందని కోర్టు అభిప్రాయపడింది.

5 "64. ఉత్తర్వులు మరియు నోటీసుల నిర్వహణ పద్ధతి

(1) చట్టము లేదా నిబంధనల ప్రకారం అందజేయవలసిన నోటీసు గాని లేదా ఇతర పత్రం గాని కావలసినంతమట్టుకు అందజేసినట్లుగా పరిగణించబడుతుంది, చట్టం లేదా నిబంధనలలో పేర్కొనబడినట్లుగా అందజేయబడినట్లయితే తప్ప.

(ఎ) ప్రాతినిధ్య హోదాలోని వ్యక్తి కాకుండా వ్యక్తి గత వ్యక్తిపైన అయితే,-

(i) అది వ్యక్తిగతంగా ఆ వ్యక్తికి అందించబడుతుంది; లేదా

(ii) ఇది రాష్ట్రంలో వ్యక్తి యొక్క వాడుకైన లేదా చివరిగా తెలిసిన నివాస స్థలం లేదా కార్యాలయం లేదా వాణిజ్య స్థలంలో ఉంచబడుతుంది; లేదా

(iii) ఇది రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అటువంటి నివాస స్థలానికి, కార్యాలయానికి లేదా వాణిజ్య లేదా రాష్ట్రంలోని వ్యక్తి యొక్క వాడుకైన లేదా చివరిగా తెలిసిన చిరునామాకు పంపబడుతుంది; లేదా

(బి) ఏ ఇతర వ్యక్తిపైన అయినా,-

(i) ఇది వ్యక్తిగతంగా నామినేట్ చేయబడిన వ్యక్తికి అందజేయబడినా; లేదా

(ii) చట్టం కింద నోటీసులను అందించడానికి దానిని వ్యక్తి యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో లేదా వ్యక్తి చిరునామాలో ఉంచబడుతుంది; లేదా

(iii) ఇది రాష్ట్రంలోని ఆ వ్యక్తి యొక్క ఏదైనా కార్యాలయం లేదా వాణిజ్య ప్రాంతంలో ఉంచబడుతుంది లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపబడుతుంది;

(iv) ఇది అందజేయకుండా తిప్పిపంపబడి స్థానిక వాణిజ్య మండలి లేదా వాణిజ్య సంస్థ కార్యాలయంలో ఉంచినట్లయితే.

(2) నోటీసును అందిస్తున్న వ్యక్తి సంతకం చేసిన సర్వీస్ సర్టిఫికేట్ అందులో పేర్కొన్న వాస్తవాలకు సాక్షం ఉన్నట్లయితే.

10. అసెస్ మెంట్ సంవత్సరాలు 2009-10 మరియు 2010-11 లకు సంబంధించి, మునుపటి రిట్ పిటిషన్లో అసెస్సీ దాని లిఖిత పూర్వక కథనల (ప్లీడింగ్స్)లో ఒప్పుకోటకు సంబంధించి రెవెన్యూ వాదన తిరస్కరించబడిందిః

> పిటిషనర్ గా ప్రతివాది దాఖలు చేసిన సదరు రిట్ పిటిషన్ లోని వివాదాంశం పిటిషనర్ బ్యాంకర్ జారీ చేసిన అధిసూచనకు సంబంధించినది , పిటిషనర్ ఆస్తులను వేలం వేయడానికి ఇచ్చిన రుణాలను తిరిగి పొందేందుకు ప్రతివాది పిటిషనర్ గా అటువంటి ఆస్తులను క్రౌన్ డెట్ కావడం మూలాన ప్రాధాన్యత ఆధారంగా క్లైమ్ చేయవలసిందిగా కోరారు. సదరు రిట్ పిటిషన్ లో వివాదం ప్రధానంగా పిటిషనర్ గా ప్రతివాది మరియు బ్యాంకు మధ్యన ఉండి. ఆ విధంగా కౌంటరు అఫిడవిత్తు లోని ప్రతివాది క్లెయిమూ – ప్రస్తుత పిటిషనర్ కు ఆవిధమైన అభ్యర్థనను విశదీకరిస్తూ అందులోకౌంటరు అఫిడవిత్తు దాఖలు చేయాలను కోకపోవడం ప్రస్తుత ప్రొసీడింగులలో ఆ అభ్యర్థనను వెల్లడించేందుకు నిరోధించజాలదు(ఆక్షేపిత హైకోర్టు జడ్జిమెంట్ లోని 32వ పేరా )

11. రూల్ 64 (1) (బి) కింద సూచించిన ఏ విధంగానైనా ఎవై 2009-10 మరియు 2010-11కు సంబంధించిన అసెస్మెంట్ ఆర్డర్ జారీ చేసినట్లుగా రుజువు చేసే రికార్డు రెవెన్యూ వద్ద లేదని కూడా ఆక్షేపిత ఉత్తర్వు పేర్కొంది. వ్యాట్ చట్టం సెక్షన్ 42 ఒక మదింపుదారుని సంవత్సరం చివరి నుండి ఆరు సంవత్సరాల కాలానికి రికార్డును నిర్వహించాలని ఒక అసెస్సీని ఆదేశిస్తుందని గమనించబడింది, అయితే, పునర్విమర్శ చేసే అధికారం ఉన్న రెవెన్యూ, సంబంధిత కాలం నుండి 10 సంవత్సరాల కాలం మాత్రమే అయినప్పటికీ ఆ రికార్డు కనుగొనబడలేదని పేర్కొంది . అటువంటి వివరణను ఆమోదించాలంటే, ఫారం IV మరియు V లో సవరించిన నోటీసులను 07.03.2015 తేదీన , అలాగే ఆర్ ఆర్ చట్టం కింద పైన పేర్కొన్న కాలానికి పన్ను బకాయిలను క్లెయిమ్ చేస్తూ ఫారం v లో 20.02.2018 తేదీన జారీ కాబడిన జప్తు నోటీసు ఏ ప్రతిపదికన జారీ చేశారో స్పష్టంగా లేదని నిర్ధారించారు. 18.06.2018 తేదీన అసెస్సీ చేసిన అభ్యర్థనకు అనుగుణంగా (20.02.2018 పై

సవరించిన ఫారం V నోటీసు జారీ చేయబడిన దాదాపు నాలుగు నెలల తర్వాత) ఉత్తర్వుల సర్టిఫైడ్ కాపీలను జారీ చేయకుండా రెవెన్యూను ఏదీ నిరోధించలేదని పేర్కొన్న, అసెస్సీ వైఖరి సమర్థనీయమే.

12. ఈ తర్కం ఆధారంగా, ఆక్షేపిత తీర్పు ఇవ్వబడింది. ఎ వై 2009-10 మరియు 2010-11 కోసం అసెస్మెంట్ ఆర్డర్ల జారీ ఎలా అమలు చేయబడిందో మరియు ఎప్పుడు అమలు చేయబడిందో రెవెన్యూ నిరూపించలేకపోయినందున మొత్తం రూ.5,59,58,758/- వసూలు చేయుట కోసం ఆర్ఆర్ చట్టాన్ని పేర్కొంటూ 20.02.2018 తేదీన ఫారం V లో జారీ చేయబడిన జప్తు నోటీసును పక్కన పెట్టారు . ఏది ఏమైనప్పటికి, 2005-06 నుండి 2008-09 కాలానికి సంబంధించి 31.03.2011 తేదీ ఉత్తర్వులో స్పష్టీకరించిన విధంగా చట్టపరంగా 2009-10 మరియు 2010-11 కాలానికి బకాయి పడినట్లుగా చూపబడిన పన్ను బకాయిలను మినహాయించి స్పష్టీకరించబడిన పన్ను బకాయిల మేరకు మాత్రమే ఆదాయం రాబట్టుకునే ప్రొసీడింగులను తిరిగి కొత్తగా ప్రారంభించేందుకు అనుమతి ఉందని కోర్టు స్పష్టంచేచింది.

**పార్టీల వాదనలు**

13. ఆక్షేపించబడిన ఉత్తర్వు తప్పు అని రెవెన్యూ వాదన. అసెస్సీ ఒక స్థిరపడిన సంస్థ అని మరియు గతంలో, అదే అసెస్మెంట్లకు సంబంధించిన బాధ్యతను సవాలు చేసే అవకాశం కలిగిందని దాని ప్రధాన విన్నపం. అసెస్సీ దాఖలు చేసిన మునుపటి రిట్ పిటిషన్ లో సంబంధిత విషయాన్ని తాజా పరిశీలన కోసం వెనక్కు పంపి, అభ్యంతరాలను దాఖలు చేయడానికి కోర్టు అనుమతించినట్లుగానూ, అయినప్పటికీ అసెస్సీ ప్రొసీడింగ్స్ లో పాల్గొనలేదని , ఇది తాజా ఉత్తర్వులకు దారి తీసిందన్న విషయం ఈ కోర్టు దృష్టికి వచ్చింది. అదే విధంగా , కంపోజిట్ అటాచ్ మెంట్ ఆర్డర్ చేసినప్పుడు మరియు రెవెన్యూ కోర్టుకు వెళ్లి, రిట్ పిటిషన్ దాఖలు చేసినప్పుడు, ప్రత్యేకించి అసెస్సీ బాధ్యతల పరిధిగా పేర్కొనడం తప్ప ఇది తర్వాత వివాదస్పదం కాలేదని విన్నవించారు. ఉత్తర్వులు జారీ చేయకపోవడం , లేదా ఆ ఉత్తర్వుల జారీకి దారి తీసిన ప్రొసీడింగులు గురించి తెలియదని అది ఎప్పుడు పేర్కొనలేదు. ఈ పరిస్థితులలో, దానికి ఉత్తర్వులు జారీ చేయబడలేదన్న అభ్యర్థనను ఆమోదించలేము; ఇతరత్రాకూడ, అది దాని నివేదన పాత్రనికి సంబంధించిన విషయం కాదు. పరిస్థితుల దృష్ట్యా , జప్తు ఆర్డర్లు చట్టప్రకారం వాదించకుండా మదింపుదారుడు తొలగించబడ్డాడు.

14. అసెస్సీ తరపు న్యాయవాది హైకోర్టు ఫలితాలను ఆధారంగా చేసుకొని అసెస్ మెంట్ ఉత్తర్వుల జారీకి సంబంధించి రెవెన్యూ వాదనలు అర్థవంతం కానివని పేర్కొన్నారు. హైకోర్టు ఆధారపడిన రూల్ 64 స్పష్టంగా ఉందని, ఎందుకంటే అప్పీలు లేదా సవరణ ప్రత్యుపాయాలను కోరడానికి వీలుగా ప్రతి అసెస్సీ కి దానిపై అసెస్మెంట్ ఆర్డర్ల జారీని ఆశించే హక్కు ఉందని నివేదించారు. ఇతర విధంగా కూడా అసెస్ మెంట్ ఆర్డర్ల ఖచ్చితత్వం మరియు వాటిని చట్టానుసారం అమలు పరచటం , రెండు చట్టాల పరంగా ఉత్తర్వుల జారీ అవసరం. అటువంటి నోటీసు యొక్క ముందస్తు షరతును ఆశ్రయించకుండా, రెవెన్యూకు ఆర్ఆర్ చట్టం ప్రకారం చెల్లింపు కోరే హక్కు లేదు మరియు అసెస్సీ ఆస్తులను అటాచ్ చేసివుండకూడదు. అందువల్ల, ఆక్షేపిత ఉత్తర్వులోని నిర్ణయాలు సముచితం మరియు చట్టానికి అనుగుణమైనవే.

**విశ్లేషణ మరియు అభిప్రాయాలు**

15. హైకోర్టు దృక్పథం పూర్తిగా నిబంధనలలోని రూల్ 64 ప్రభావంపై ఆధారపడి ఉంటుంది.ఏదైనా చట్టబద్ధమైన లేదా పరిపాలనాపరమైన ఉత్తర్వు, ప్రతికూల పరిణామాలతో ఒక పౌరుడివద్దకు లేదా సంస్థకు వచ్చినప్పుడు , అటువంటి ఉత్తర్వు సంబంధిత వ్యక్తికి జారీ చేయబడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు; ముఖ్యంగా, ఆ ఉత్తర్వు అప్పీల్ చేయదగినప్పుడు లేదా ఉన్నత పాధికారులు పునర్విమర్శకు లోబడి ఉన్నప్పుడు. రూల్ 64 క్రింద ఉన్న అవసరానికి సంబంధించిన సారాంశం ఇది. హైకోర్టు, ప్రస్తుత కేసులో, రెండు కాలాల మధ్య ప్రత్యేకతను చూపింది; ఎవై 2005-06 నుండి 2008-09 వరకు అసెస్ మెంట్ లను ప్రశ్నించడం సాధ్యం కాదని నిర్ధారించబడింది . ఎవై 2009-10 మరియు 2010-11లకు సంబంధించినంతవరకు, అసెస్ మెంట్ ఉత్తర్వులు అందజే యబడనందున జప్తు ఉత్తర్వులు చెల్లవని కోర్టు పేర్కొంది.

16. వాస్తవాల దృష్ట్యా హైకోర్టు నిర్ణయాలను సాధారణంగా ఈ కోర్టు రెండవ సారి పరిశీలించాల్సిన అవసరం ఉండదు; అయితే, ఈ కేసు యొక్క అసాధారణమైన సంఘటనల నేపథ్యంలో పరిశీలన తప్పనిసరి చేస్తాయి. అసెస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను పరిష్కరించిన తరువాత, (15.04.2010 తేదీన) అభ్యంతరాలను దాఖలు చేయడానికిగాని లేదా కోర్టు కోరిన మొత్తాలను డిపాజిట్ చేయడానికిగాని ప్రయత్నం చేయలేదు. ఒక సాధారణ డీలర్ లా, ఇది ఎవై 2005-06 నుండి 2008-

09 వరకు మాత్రమే కాకుండా, తరువాతి కాలాలకు (అనగా, ఎవై 2009-10 మరియు 2010-11) కూడా రిటర్న్ లు దాఖలు చేసింది. ఏది ఏమైనప్పటికి, దాని వాదనలను విశ్వసించాల్సివస్తే, ఆ కాలానికి సంబంధించిన దాని అసెస్ మెంట్ ల ఫలితాన్ని నిర్ధారించడానికి అది ఎటువంటి ప్రయత్నము చేయలేదు. మరీ ముఖ్యంగా, అసెస్సీ యొక్క బ్యాంకర్ దాని ఆస్తులను అటాచ్ చేసి విక్రయించడానికి ప్రయత్నించింది. ఆ దశలో, ఏపీజీఎస్టీ చట్టం మరియు తెలంగాణ వ్యాట్ చట్టం నిబంధనల ప్రకారం తన ప్రథమ ఆరోపణ అమలు చేయాలని కోరుతూ రెవెన్యూ హైకోర్టును ఆశ్రయించింది; ఆ ప్రొసీడింగులలో అసెస్సీ ఒక పార్టీ (రెండవ ప్రతివాది). ఆ ప్రొసీడింగులలో, ప్రత్యేకంగా, అసెస్సీల బాధ్యతలు వాదించబడ్డాయి.అయితే అది ఆ వాదనలను ఖండించడం గాని , లేదా అసెస్స్ మెంట్ ఉత్తర్వులు దానికి జారీ చేయబడలేదని వాదించడం జరగలేదు . ఇంకా, అసెస్ మెంట్ ఆర్డర్ ల కాపీలను కోరిన తమ అభ్యర్థనలకు రాష్ట్రం సమాధానం ఇవ్వలేదని ఆరోపించింది. అయితే, అసెస్ మెంట్ ఆర్డర్ లు జారీ చేయబడలేదన్న విషయం నివేదన పాత్రలు వెల్లడించలేదని, అందువల్ల అటాచ్ మెంట్ లు చట్ట నిబంధనలకు అనుగుణంగా లేవని ఎలాగైతేనేం, రెవెన్యూ హైకోర్టు కు సూచించింది.

17. అమీనా బీ కస్కర్ (డి) ప్రకారం ఎల్ .ఆర్స్.వి.యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు.[(2018)16 యస్ సి సి] కేసులో నోటీసు ఇవ్వని ఫిర్యాదులతో వ్యవహరించే సందర్భం ఈ కోర్టుకు కలిగింది. ఇది ఆస్తిని జప్తు చేయడానికి దారితీసింది. పార్టీ ప్రవర్తన సముచితమేనని మరియు ఆ కేసు వాస్తవాల దృష్ట్యా ఉపశమనం నిరాకరించిబడిందని కోర్టు పేర్కొంది:

> 16. పైన తెలిపిన ట్రిబ్యునల్ నమోదు చేసిన మరియు హైకోర్టు ధృవీకరించిన వాస్తవ నిర్ణయం దృష్ట్యా, పేర్కొనబడిన కేసులో అప్పీలుదారుల న్యాయవాది పై జారీ చేయబడిన ఉత్తర్వు సారి అయినదా కాదా మరియు అప్పీలుదారుల మైనర్ కుమార్తె పైన జారీ చేయబడినది 'సఫీమా' చట్టంలోని నిబంధనలకనుగుణంగా ఉండ లేదా అన్న విషయాన్ని అప్పీలు దారుల తరపు సీనియర్ న్యాయవాది డాక్టర్ రాజీవ్ ధావన్ తీవ్రంగా వాదించినప్పటికి, ఈ విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం లేదని మేము భావిస్తున్నాము.

17. ఒక వేళ తమపై జారీ చేసిన ఉత్తర్వు గురించి అప్పీలుదారులకు తెలిసినట్లయితే మరియు పేర్కొనబడినట్లుగా వారిస్వంత ఒప్పుకోలు ప్రకారం , అందుకు అనుగుణంగానే వారు అప్పీళ్ళు దాఖలు చేసినట్లుగా వారు అంగీకరించినట్లయితే , అప్పుడు మా అభిప్రాయం ప్రకారం వారి పైన జారీ చేయబడిన ఉత్తర్వు వగైరాలు నియమ విరుద్ధమైనవిగా అనబడే వాటికి పర్యవసానమంటూ ఏది లేదు మరియు (రెవెన్యూ నిరాకరించినప్పటికి ఉనికిలో ఉన్నట్లు తేలితే ) మిగతా వాటితో గాక విడిగా పరిగణించబడినట్లయితే (పర్యే) చట్ట వ్యతిరేకమైనదిగా పేర్కొనలేము.

శ్రీ బుధియా స్వైన్ మరియు ఇతరులు వర్సెస్ వి .గోపీనాథ్ దేబ్ మరియు ఇతరులు. అదేవిధంగా[(1999)2యస్ సి ఆర్ 1189:(1999)4 యస్ సి సి 396 కేసులో కోర్టు ఈ క్రింద విధంగా పేర్కొంది:

"ఇప్పటికే గమనించినట్లుగా, 1వ ప్రతివాదికి అనుకూలంగా భూమిని స్థిరపరిచే ముందు ఆ ప్రాంతంలో ప్రచురించాల్సిన నోటీసు శాసనం నిర్దేశించిన విధానానికి అనుగుణంగా అమలు చేయబడలేదని ఆరోపిస్తూ మాత్రమే అప్పీలుదారులు ఓ. ఈ. ఏ. కలెక్టర్ నుండి ఉత్తర్వును సమీక్షించాలని లేదా వెనక్కి తీసుకోవాలని కోరారు. అప్పీలుదారులు 'నోటీసును జారీ చేయకపోవడాన్ని' గురించి వాదించలేదు. కానీ 'నోటీసును జారీ చేసే విధానంపైన మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేశారు. హైకోర్టు ఒ.ఇ.ఎ కలెక్టర్ రికార్డును తెప్పించి పరిశీలించింది మరియు ప్రజల అభ్యంతరాలను ఆహ్వానిస్తూ 15.12.1963 తేదీన నోటీసు జారీ చేయబడిందని గమనించారు. నోటీసు రికార్డులో అందుబాటులో ఉంది కానీ దాని కొన్ని పేజీలు కనిపించలేదు. ఒ.ఇ.ఎ కలెక్టర్ 23.2.1966 తేదీ నాటి తన ఉత్తర్వులో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:-

ఇది ప్రకటనలోని కొన్ని పేజీలు కనిపించకపోవడం వల్ల మాత్రమే-ప్రాసెస్ సర్వర్ యొక్క నివేదిక ఉన్న చివరి పేజీతో సహా, ఈ పిటిషన్ ను దాఖలు చేయడానికి ఆక్షేపకులకు అవకాశం ఉంది. పైన పేర్కొన్న పరిస్థితులలో, మరొక ప్రకటనను జారీ చేసి, తదుపరి

అభ్యంతరాన్ని స్వీకరించాల్సిన అవసరం లేదు, ఎందుకంటే కేసు విచారణ జరుగుతోంది మరియు 14.3.66 తేదీన ఖరారు చేయబడుతుంది.

నోటీసు ప్రచురించబడినందుకు ఒ.ఇ.ఎ కలెక్టర్ సంతృప్తి వ్యక్తంచేశారు. నోటీసు చట్టం ద్వారా ఆలోచించిన పద్ధతిలో ప్రచురించబడలేదని భావిస్తే, ఇది ప్రొసీడింగులలో అక్రమాలకు సంబంధించిన కేసు అవుతుంది, కానీ ఖచ్చితంగా ఉత్తర్వును ఆమోదించే అధికారం శాసనాధికార పరిధిని దెబ్బతీసే వాస్తవం కాదు.

అప్పీలేట్ అథారిటీ అనగా, ఏ .డి.ఎం తన ఉత్తర్వులో అప్పీలుదారులు లేవనెత్తిన మరో రెండు వాదనలను గుర్తించింది అవి. , (i) 1వ ప్రతివాది ద్వారా పరిష్కారం కోసం దరఖాస్తును నిర్ణీత వ్యవధిలో దాఖలు చేయకపోవడం, మరియు (2) దరఖాస్తును లీజు కోసం దరఖాస్తుగా పరిగణించి, క్లెయిమ్ కేసుగా పరిగణించకూడదు.

ఈ రెండు పిటిషన్లలో ఏదీ అప్పీలుదారులు తమ వాదనల్లో లేవనెత్తలేదు.ఈ ఇద్దరిలో ఎవరినీ ఒ.ఇ.ఎ. కలెక్టర్ ముందు అడగలేదు.అందువల్ల, ఆ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకునే సందర్భం లేదు. అయినప్పటికీ , ఒ.ఇ.ఎ. కలెక్టర్ కు అందించబడిన అధికార పరిధిలో ఉన్న ఉత్తర్వులను ఉపసంహరించుకోవడానికి ఈ రెండు అభ్యర్థనలలో ఏదీ ఆధారం కాదని మేము స్పష్టం చేయవచ్చు ".8[1999] 2 ఎస్ సి ఆర్ 1189:(1999)4 ఎస్ సి సి 396 14

18. ప్రస్తుత కేసులో, వాదన కోసం(ఆర్గ్యుఎండో)అసెస్సికి , మొదటిసారి దానికి వ్యతిరేకంగా అసెస్ మెంట్ ఉత్తర్వుల జారీ విషయం తెలియకపోతే కనీసం అసెస్సీ ఆస్తులను వేలం వేయాలనే కెనరా బ్యాంక్ ప్రతిపాదన గురించి రెవెన్యూ రిట్ పిటిషన్ (డబ్ల్యు.పి.నెం. 25943/2011) దాఖలు చేసినప్పుడు, అది అసెస్సీని కూడా చేర్చివుండాల్సింది. లిఖిత పూర్వక కథనాలలో , అసెస్ మెంట్ ఉత్తర్వులు , అవి అంతిమంగామారడం మరియు ఆ డిమాండ్లకు బ్యాంక్ బకాయిల కంటే అధికంగా రెవెన్యూ బకాయిలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వాల్సివచ్చిందనే దాని గురించి ఒక నిర్దిష్ట ప్రస్తావన ఉంది. ఆ రిట్ ప్రొసీడింగులలో అసెస్సీ కి తెలియచేయబడ్డాయి ; అయితే, అది రెవెన్యూ వాదనను ఖండించలేదు. ఇది , కోర్టు అభిప్రాయం ప్రకారం, చెప్పాల్సిన విషయం , ఎందుకంటే ఇది ఫిర్యాదును లేవనెత్తినప్పటికీ,

ఉద్దేశపూర్వకంగా మౌనంగా ఉండటానికి ఎంచుకోవడంలో అసెస్సీ ప్రవర్తనను ప్రముఖంగా ప్రకటిస్తుంది.

19. ఇంతేకాకుండా, ఆ రిట్ ప్రొసీడింగులలో అసెస్ మెంట్ ఉత్తర్వుల కాపీలు అందలేదని కూడా అసెస్సీ వివాదం చేయలేదు. ఇంకా, 20.02.2018 తేదీన రెండవ జప్తు ఆర్డర్ జారీ చేయబడిన తరువాత, ఆదాయానికి ఉద్దేశించిన నివేదనపత్రాలలో అసెస్ మెంట్ ఉత్తర్వుల కాపీలను కోరలేదు. ఈ పరిస్థితులలో, అసెస్ మెంట్ ఉత్తర్వులు జారీ చేయబడనందున జప్తు ఉత్తరువులను అమలు చేయలేమని అసెస్సీ వాదనలు ఆమోదయోగ్యం కాదు. రెవెన్యూ యొక్క రిట్ పిటిషన్ (డబ్ల్యు.పి.నెం.25943/2011) యొక్క విషయం విభిన్నమైనదవడంతో , అసెస్ మెంట్ ఉత్తరువు కాపీని అందుకోలేదని హైలైట్ చేసినందుకు ప్రముఖంగా ప్రకటించినందుకు అసెస్సీని తప్పు పట్టలేమని చెప్పడంలో హైకోర్టు పైన గౌరవభావనతో , తప్పిదానికిపాల్పడింది. నిజానికి , పన్ను చెల్లింపుదారుడు 5,59,58,758/- మేర పన్ను బాకీపడ్డారని మరియు అసెస్సీ ఆస్తులను బ్యాంకు విక్రయించలేకపోయిందన్నది ఆ రిట్ లోని మొత్తం ఆధారాంశం.

20. పైన పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా , రెవెన్యూ అప్పీలు అనుమతించడానికి అర్హమైనది. అందువల్ల , ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు పక్కన పెట్టబడ్డాయి. ఫలితంగా , 20.02.2018 తేదీ నాటి ఫారం V జప్తు నోటీసు పునరుద్ధరించబడింది మరియు సదరు నోటీసు ప్రకారం, బకాయిలను రాబట్టుకోవడానికి రెవెన్యూ అనుమతిని కలిగి ఉంది. ప్రస్తుత అప్పీలు అనుమతించబడింది. ఖర్చుల ఉత్తర్వులు లేవు.

**..న్యాయమూర్తి.**

**[ఎస్. రవీంద్ర భట్]**

**..న్యాయమూర్తి.**

**[దీపాంకర్ దత్త]**

**న్యూఢిల్లీ,**

మార్చి 15, 2023.